

# మార్క్సిజమే తెలియకపోతే
## పుట్టిన వాళ్ళం పుట్టినట్టే ఉంటాం!

మానవ సమాజానికి
మార్క్సిజమే
జ్ఞానోదయం!
సూర్యోదయం!

రంగనాయకమ్మ

# మార్క్సిజమే తెలియకపోతే,

## పుట్టినవాళ్ళం పుట్టినట్టే ఉంటాం!

## రంగనాయకమ్మ

స్వీట్ హోమ్ పబ్లికేషన్స్
76, లేక్-సైడ్ కాలనీ
( దుర్గం చెరువు దగ్గిర )
జూబ్లీ హిల్స్ పోస్టు
హైదరాబాదు - 500 033

**మార్క్సిజమే తెలియకపోతే,**
**పుట్టిన వాళ్ళం పుట్టినట్టే ఉంటాం!**
(వ్యాసాలు)

పేజీలు : 299
[ రాయల్ సైజులో
హార్డ్ బౌండ్ తో ]
ధర : 100 రూ.లు

**రచనా కాలాలు :**
వ్యాసాల దగ్గిరే చూడండి!


పుస్తకంగా,
**1వ** ముద్రణ: 2010 నవంబరు
**2వ** ముద్రణ: 2011 డిసెంబరు

కంపోజింగ్ & పేజ్ మేకప్ :
**ఎమ్. శారద**
**ఎన్. ధనలక్ష్మి**
**ఎన్. రఘురామయ్య**

**ముద్రణ :**
చరితా ఇంప్రెషన్స్
1-19-1126/బి,
ఆజామాబాదు ఇండస్ట్రియల్ ఏరియా,
హైదరాబాదు - 520 020.

**బైండింగ్:**
వై.వి. రెడ్డి బైండింగ్ వర్క్స్,
హైదరాబాదు - 36.

**ప్రతులకు :**
అరుణా పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్డు
విజయవాడ - 520 002
(ఫోన్ : 0866-2431181)



రంగనాయకమ్మ అడ్రసు :
76, లేక్ సైడ్ కాలనీ
(దుర్గం చెరువు దగ్గిర)
జూబ్లీ హిల్స్ పోస్టు
హైదరాబాదు - 500 033

# విషయ సూచిక


ముందు మాట వ్యాసం
మానవ సమాజం ఇంకా ప్రారంభం కాలేదు!... 5

1. మార్క్సిజమే తెలియకపోతే
పుట్టిన వాళ్ళం పుట్టినట్టే ఉంటాం!............................17
2. అంకితాలూ - గడ్డాలూ!................................. 21
3. మార్క్సిజం, ఏ మత యిజమూ కాదు ............27
4. నాకో ఆశాజ్యోతి దొరికింది!............................30
5. కన్నీళ్ళే సమస్యల్ని పరిష్కరించవు....................33
6. 'నీడ' తో పోరాడుదామా? ...............................37
7. అమ్మకానికో విప్లవ రచయిత!..........................40
8. క్షమాపణ ముసుగేసుకున్న దబాయింపు! ........43
9. ఒకే కలం, రెండు సిరాలు! ............................47
10. ఒక ఉద్యమకారుడి
బాధ్యతారాహిత్య మరణం ......49
11. ప్రగతి పట్టని ప్రగతి వాదులు .........................58
12. వర్గ స్పృహ కనపడడం లేదు!..........................62
13. సోషలిజం - కమ్యూనిజం:
కొన్ని చర్చనీయాంశాలు ...........66
14. 'శారీరక - మేధా శ్రమల' గురించి ..................93
15. అస్తిత్వాలు: చర్చ కోసం కొన్ని ప్రశ్నలు ........... 121
16. రచయిత్రుల సమావేశంలో,
వారి ప్రశ్నలూ - నా జవాబులూ.................... 125
17. అష్ట వంకర్లే కాదు;
నవ, దశ, ఏకాదశ, ద్వాదశ వంకర్లు! .............141
18. ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలి!...................... 146
19. తెలంగాణాది ప్రత్యేక పరిస్తితి! ...................... 146
20. వర్గ దృక్పథంలో తెలంగాణా సమస్య ............ 151
21. నయా జమీందారీలు!.................................. 167
22. 'దిలాసా' అమ్మాయి కులాసా జవాబు .......... 169
23. చర్చల్లో కులాసా జవాబులా? ...................... 170 →

24. దారి తప్పిన భాషోద్యమం! ............................ 172
25. తెలుగు అంతరించదు;
కానీ, బలహీన పడుతుంది! ........................... 175
26. వ్యభిచారం కూడా ఒక వృత్తేనా? ................... 177
27. హంతకులకు హారతులు
పట్టే రోజులు వచ్చాయి! ........ 180
28. నా వాదం ఓడిపోవాలని నా ఆశ! ................... 181
29. ఇలాంటి దృశ్యాన్ని
భవిష్యత్తులో ఇక చూడం! .... 185
30. రెండు వివరణలు .......................................... 191
31. సందర్భ శుద్ధి లేని ఖండన ........................... 193
32. నామినీ, కొంచెం బడాయి తగ్గించుకో! .......... 195
33. నిర్మల పాఠకురాలు ...................................... 199
34. నేను రాసింది ప్రభావతికి నచ్చింది ............... 205
35. మనుషులనే వాళ్ళు ఆలోచించాలి!
ఉక్రోషపడ్డం కాదు! ............. 205
36. రాముడు ఏకపత్నీ వ్రతుడే!
కానీ, అది ఎందుకో తెలుసా? ...................... 208
37. మంత్రాల కన్నా తుప్పర్లే ఎక్కువ! .................. 211
38. సహజ సిద్ధమైనదైతే ఉంచుకోవచ్చు ............. 214
39. కన్నడ పత్రికకు ఇంటర్వ్యూ .......................... 215
40. ఇంటి పేర్ల గురించి వివరణ ........................ 220
41. ఇది మనుషుల ప్రపంచమా! ......................... 221
42. పాఠకులకు ఏది ఉపయోగం? ..................... 222
43. 'చినుకు' పత్రికోత్సాహం ............................. 223
44. వేటూరి చిత్రం ఎక్కడ? .............................. 223
45. పాఠకుల సందేహాలూ - నా జవాబులూ ...... 224
46. రేడియో ఇష్టాగోష్ఠి (బాలసరస్వతి తో) .......... 243
47. ఆడ పిల్లల పరిస్థితి! .................................. 252
48. రూపాయి విలువ తగ్గింపుతో
దేశం గట్టెక్కిందా? ................ 258
49. కాలు జారితే తీసుకోవచ్చు,
నోరు జారితే తీసుకోలేం!...... 265
50. 'ఊబిలో దున్న' నవల గురించి
ఒక పరిశీలన ....................... 273
★

## ముందు మాట వ్యాసం

# మానవ సమాజం ఇంకా ప్రారంభం కాలేదు!

**[ 'ముందు మాట' రాయాలని ప్రారంభిస్తే, ఇది 'మాట' గా గాక, 'వ్యాసం' గా తయారైంది. ఈ పుస్తకం ఎలాగూ వ్యాసాల పుస్తకమే. 'ముందు మాట' కూడా ఒక వ్యాసం అయినా ఫర్వా లేదని దీన్ని ఇలాగే ఉంచాను. దీనికి ఒక పేరు కూడా పెట్టాను.]**

ఈ పుస్తకంలో వున్న వ్యాసాలన్నీ దాదాపుగా, 'శ్రమ దోపిడీ'కి సంబంధించిన విషయాల్ని చర్చించే, వివరించే వ్యాసాలే. ఈ వ్యాసాల్లో, "సోషలిజం - కమ్యూనిజం - మార్క్సిజం" అనే మాటలు చాలా సార్లు వస్తాయి.

కొందరు పాఠకులు, నాతో, 'మార్క్సిజం' గురించి మాట్లాడే సందర్భాల్లో, "సోషలిజం - కమ్యూనిజం - మార్క్సిజం - ఈ మాటలన్నీ ఏమిటి? అన్నీ ఒకటేనా, తేడాలు వున్నాయా?" అని అడుగుతూ వుంటారు.

అలా అడగని వాళ్ళకి ఆ మాటల వివరాలన్నీ తెలుసనీ, అందుకే అడగలేదనీ, అర్థం కాదు. పుస్తకాలు చదవని వాళ్ళకైనా, చదివే వాళ్ళకైనా; వాళ్ళు కార్మికుల్లో ఏ విభాగం వ్యక్తులు అయినా, వారిలో నూటికి 99 మందికి ఆ మాటల గురించి ఏమీ తెలీదు. కమ్యూనిస్టు పార్టీల్లో వున్న కార్యకర్తలకు కూడా ఆ మాటల గురించి తెలీదు. వాళ్ళు తమ పార్టీల్లో రెగ్యులర్ పనులూ, అప్పుడప్పుడూ కొన్ని ఉద్యమాల పనులూ, చేస్తూ వుంటారు. కొందరు, కొంచెం పార్టీ పత్రికలు చదువుతారు. ఆ పత్రికల్లో కొన్ని పేజీల్లో మార్క్సిజాన్ని నేర్పే రెగ్యులర్ శీర్షిక లేవీ వుండవు. ఆ సిద్ధాంతాన్ని నేర్పే రెగ్యులర్ అధ్యయన తరగతులు వుండవు. అసలు కమ్యూనిస్టు పార్టీల్లో నాయకులకు, మార్క్సిజంలో వున్న విషయాల్ని జనాలకు వివరించాలి - అనే అవగాహన వున్నట్టు కనపడదు.

దాదాపు 40 ఏళ్ళ కిందట మార్క్సిజం గురించి విన్నప్పటి నించీ నా దృష్టి, మార్క్సు రాసిన 'కాపిటల్' మీదే వుండేది. అది చదివితేనే శ్రమ దోపిడీ గురించి తెలుస్తుందనీ, అది చదవాలనీ, ఆశ! ఆ కాలంలోనే మా ఇంటికి తరుచుగా వచ్చి వెళ్ళే ఒక కమ్యూనిస్టు నాయకుణ్ణి ఒక సారి అడిగాను - " 'కాపిటల్'లో విషయాలు చెప్పగల వాళ్ళు ఎవరైనా వున్నారా? కొన్ని సందేహాలు వస్తున్నాయి. తెలుసుకోవాలని వుంది" అని. దానికి ఆయన, " 'కాపిటల్' చదవాలనీ, అది చదివితేనే గొప్ప అనీ అనుకోవడం, పెటీ బూర్జువా అహంకారం" అన్నారు.

అప్పటికి, 'పెటీ బూర్జువా' అంటే ఏమిటో నాకు తెలీదు. 'మార్క్స్ రాసిన పుస్తకం చదవాలనుకోవడం అహంకారం ఏమిటి?' అని నిర్ఘాంతపోయాను.

ఆయన అంత అజ్ఞానంగా మాట్లాడకుండా, "ఆ పుస్తకం ఇంగ్లీషులో వుంది. దానికి అనువాదమే లేదు. చాలా కఠినంగా వుంటుందంటారు. నేనూ చదవలేదు. ఆసక్తి వున్న వాళ్ళే నెమ్మదిగా డిక్షనరీలు పెట్టుకుని ప్రయత్నించుకోవాలి. రోజూ కొంత చదువుకోండి, అదే తెలుస్తుంది" అనే పద్ధతిలో చెప్పి వుంటే ఎంతో బాగుండేది. ఆయనకి ఆ వివేకమే లేకపోయింది. ఆయనకి ఆ పుస్తకం మీద ఆసక్తే లేదు. ఇతరుల్ని ప్రోత్సహించే దృష్టి కూడా లేదు. ఆయన కమ్యూనిస్టు నాయకుడే!

అలాగే, ఇంకో సంగతి కూడా నాకు చాలా ఆశ్చర్యం కలిగించింది. చాలా వ్యాసాలు రాసే ఒక కమ్యూనిస్టు రచయితకి నేను రెండు, మూడు ఉత్తరాలు రాశాను. ఆయన, జవాబులు కూడా ఇచ్చారు. ఒక ఉత్తరంలో నేను, 'కమ్యూనిజంలో డబ్బుని తీసివేసే' విషయం గురించి ప్రస్తావిస్తూ రాశాను. కమ్యూనిస్టు రచయితల్లో ఎవరికి అర్థమైంది వాళ్ళు చెపుతారనీ, వాళ్ళ నించి వినాలనీ, నా ఆతృత. ఆయన ఏం రాశారంటే, "ఏవిటీ, డబ్బుని తీసేస్తారా? ఎవరు చెప్పారు? ఎక్కడ చెప్పారు?" అని, అదంతా వ్యతిరేకిస్తూ రాశారు. నేను చాలా ఆశ్చర్యపోయాను - ఆయన 'కాపిటల్' చదవలేదా - అని! 'శ్రమ దోపిడీ సంబంధాల్ని తీసెయ్యాలి. దాని శ్రమ విభజనని తీసెయ్యాలి. జీతాల పద్ధతినీ, సరుకుల అమ్మకాల పద్ధతినీ, తీసెయ్యాలి. అవన్నీ పోతే, దాని ఫలితంగా డబ్బు లెక్కలతో అవసరమే వుండదు. ఉత్పత్తుల తయారీ కోసం, రూపం వున్న శ్రమ కాలాల లెక్కలే అవసరం అవుతాయి గానీ, మారకం విలువ లెక్కలతో (డబ్బు లెక్కలతో) అవసరం వుండదు' అని, ఈ విషయాలన్నీ ఈయన చదవలేదా, ఇలా మాట్లాడారేమిటి - అని తెల్లబోయాను.

మార్క్సిజం గురించి మాట్లాడే వాళ్ళెవరైనా, మొట్ట మొదట 'కాపిటల్' చదవాలి. అందులో ఏం వుందో తెలుసుకోవాలి. కానీ, అలాంటి ఆసక్తి కమ్యూనిస్టు నాయకుల్లో కూడా కనపడదు. అందుకే నేను, నాకు కనపడ్డ ఈ సంఘటనలు చెప్పాను. నాయకులే, మేధావులే, ఈ స్థాయిలో వుంటే, సాధారణ కార్యకర్తలు ఎలా నేర్చుకుంటారు? అందుకే చాలా మంది కార్యకర్తలు, తమ పార్టీ వుద్యమాలకూ, సమాజంలో సమస్యలకూ, మార్క్సిజానికీ వున్న సంబంధాలు ఏమిటో గ్రహించలేరు. అలాగే, తమ ప్రవర్తనలు, మార్క్సిజానికి అనుగుణంగా వుండాలని కూడా గ్రహించలేరు. అసలు సిద్ధాంతమే తెలియనప్పుడు, పాత తప్పు భావాలూ, అదే రకం ప్రవర్తనలూ, ఎలా మారతాయి?

"మార్క్సిజం అంటే, శాస్త్రీయ సోషలిజం" అనే మాటలు కమ్యూనిస్టు పుస్తకాల్లో ఎక్కడో అక్కడ కనపడకపోవు. అలా కనపడ్డప్పుడు, కార్యకర్తలు ఆ రెండు మాటలే చూస్తారు.

"శాస్త్రీయ సోషలిజం - అనేది వుందంటే, అశాస్త్రీయ సోషలిజం కూడా ఉందా, ఉంటుందా?" అని సందేహాలు వస్తాయి, రావాలి.

'కమ్యూనిజం' గురించి కూడా, "శాస్త్రీయ కమ్యూనిజం - అశాస్త్రీయ కమ్యూనిజం - అనే తేడాలు వుంటాయా?" అనే ప్రశ్న కూడా రావాలి.

ఈ ప్రశ్నలు చాలా తెలివైనవే.

ఏ కోణంలో అయినా, శాస్త్రీయ సిద్ధాంతం ( సైన్సు ) వుందంటే, దాని చుట్టూ అశాస్త్రీయ సిద్ధాంతాలు కూడా ( మూఢత్వాలు కూడా ) వున్నట్టే అర్థం.

ప్రకృతి విషయాల్లో గానీ, సామాజిక విషయాల్లో గానీ, సైన్సులు సరిగా తెలియనప్పుడు, శాస్త్రీయతలూ - అశాస్త్రీయతలూ, లంకెలు పడిపోయి వుంటాయి.

'సమాజంలో శ్రమ దోపిడీ జరుగుతోంద' నే అసలు నిజాన్ని కనిపెట్టి చెప్పింది మార్క్సు కాబట్టి, ఆయన చెప్పిన సిద్ధాంతం - మార్క్సిజం.

అది, క్లుప్తంగా ఇలా ఉంటుంది:

"సమాజంలో శ్రమ దోపిడీ జరుగుతోంది. భూస్వాములూ, చిన్నా - పెద్దా పెట్టుబడిదారులూ వంటి యజమాని వర్గం, తన స్వంత శ్రమ లేకుండా, శ్రామిక వర్గపు అదనపు శ్రమని దోచుకుంటూ జీవిస్తోంది. ఆ కారణం వల్ల, యజమానీ శ్రామిక వర్గాలు, శత్రు వర్గాలు అవుతున్నాయి. శ్రమ దోపిడీ, వెనకటి బానిస యజమానుల కాలం నించీ ఇంకా ఈ పెట్టుబడిదారీ సమాజంలో కూడా సాగుతూనే వుంది. దీని వల్లనే మానవ సమాజంలో యజమానీ శ్రామిక సంబంధాలూ, కలిమి లేములూ, ఏర్పడుతున్నాయి. శ్రమ దోపిడీ జరగకుండా చేసుకోవలసిన బాధ్యత శ్రామిక వర్గానిదే. ఈ వర్గానికి విముక్తి మార్గం - దోపిడీ వర్గంపై పోరాటమే. ఆ పోరాటం, బానిసల వర్గం ద్వారా, ఆ నాటి సమాజాలలోనే ప్రారంభమైంది. బానిస వర్గానికి బానిసత్వం నించి కొంత విముక్తి దొరికింది. కానీ అది శ్రమ దోపిడీ నించి విముక్తి కాదు. బానిసల పోరాటం వల్ల, చివరికి వారు వేతన శ్రామికులుగా మారడం మాత్రమే జరిగింది. శ్రామిక వర్గం చెయ్యవలసిన పోరాటం, శ్రమ దోపిడీ నించి విముక్తి చెందే దాకా సాగాలి. శ్రమ దోపిడీ ఆగిపోయినప్పుడే, అంటే దోపిడీ ఆదాయాలతో జీవించే యజమాని వర్గం కూడా శ్రమ చెయ్యడం కొనసాగినప్పుడే, యజమానీ శ్రామిక సంబంధాలు అంత మవుతాయి. ప్రతీ మనిషీ శ్రమ చేసే సమాజంలో, వర్గ భేదాలు అంతమై, మానవ సంబంధాల్లో సమానత్వం ఏర్పడుతుంది. అది, 'సమ సమాజం' అవుతుంది." - ఈ రకంగా మార్క్సు, యజమాని వర్గం ద్వారా శ్రమ దోపిడీ జరుగుతోందని తెలుసుకోవడమూ, ఆ సమస్యకి పరిష్కార మార్గాన్ని వివరించడమూ, చేశాడు. అది, మార్క్సు గ్రహించిన సిద్ధాంతం కాబట్టి, అది మార్క్సిజం.

ఈ మార్క్సిజం, సోషలిజాన్ని ( సమ సమాజాన్ని ), శాస్త్రీయంగా ( సైన్సుగా ) చెప్పగలిగింది కాబట్టి, మార్క్సిజం అనేది - ' శాస్త్రీయ సోషలిజం'.

శాస్త్రీయ సోషలిజానికి ఉన్నత దశ - కమ్యూనిజం.

కమ్యూనిజానికి, 'శాస్త్రీయ - అశాస్త్రీయ' అనే విశేషణాలు వుండవు.

జరగవలసిన మార్పులు, సోషలిజంతో ఆగకుండా కమ్యూనిజం వరకూ సాగుతాయి.

మార్క్సిజానికి పూర్తిగా సరైన అర్థం - కమ్యూనిజం.

దాని ప్రారంభ దశ - శాస్త్రీయ సోషలిజం.

కానీ, ఆ 'సోషలిజం - కమ్యూనిజం' అనే మాటలూ, ఆ భావనలూ, మార్క్సు ప్రారంభించినవి కావు. అవి, మార్క్సు కన్నా ముందే వున్నాయి. శ్రమ దోపిడీ రహస్యం, మానవ మేధస్సుకి అందక పూర్వం నించే, అంటే మార్క్సిజం ఏర్పడక పూర్వం నించే, 'సోషలిజం - కమ్యూనిజం' అనే మాటలూ, ఆ సమ సమాజ భావనలూ, వేరు వేరు దేశాల్లో అక్కడక్కడా కొందరు సంస్కర్తల ఆలోచనల్లో వున్నాయి.

శత్రు వర్గాలతో, ఆ భేదాలతో వున్న సమాజాలు, ప్రపంచంలో అన్ని ప్రాంతాల లోనూ, వందల - వేల సంవత్సరాల నించీ సాగుతూనే, ఆ వర్గాల రూపాలు మారుతూనే, వున్నాయి. వర్గ సమాజాల్లో అందరి కళ్ళకీ కనపడే విషయాలు, ధనికులూ - పేదలూ! యజమానులూ - శ్రామికులూ! సౌఖ్యాలూ - దుఃఖాలూ!

పైకి ఏది కనపడితే, అదే సహజ విషయం! అలా కనపడేది ధనికులకే కాదు, పేదలకు కూడా! యజమాని వర్గానికే కాదు, శ్రామిక వర్గానికి కూడా!

భూమి అంతా కొందరి ఆస్తులుగా వుండడం - పైకి కనపడే విషయం. అది సహజం! ఇతర ఉత్పత్తి సాధనాలన్నీ కొందరి ఆస్తులు! అది కూడా సహజం!

భూమి కౌళ్ళూ, వడ్డీ - లాభాలూ, అన్నీ సహజాలు!

అవి న్యాయమైన హక్కులు!

కానీ, ఆ ఆస్తులూ, ఆ హక్కులూ, ఆ ఆదాయాలూ అన్నీ - అబద్దాలే, అన్యాయాలే, అసహజాలే!

అసలు సత్యం - శ్రమ దోపిడీ! శ్రమ చేసే వర్గపు శ్రమలో నించి అత్యధిక భాగం లాగి యజమాని వర్గం జీవిస్తుంది. కానీ అది పైకి కనపడదు!

దాగి వున్న సత్యాన్ని గ్రహించడానికి సైన్సు కావాలి.

రహస్య సత్యాన్ని వివరించేదే - సైన్సు!

ఏ ప్రకృతి సైన్సు విషయంలో అయినా, కొత్త ఆలోచనలూ, తర్కాలూ ప్రారంభమైనట్టే, సమాజ విషయాల్లో కూడా అటువంటి ఆలోచనలు కొందరిలో ప్రారంభమయ్యాయి.

సమాజ పరిశీలనలు సాగే మార్గంలో, 'సోషలిజం - కమ్యూనిజం' ( సామ్యవాదం - సమ సమాజ వాదం ) వంటి మాటలు పుట్టుకొచ్చాయి. మానవుల్లో అధిక జనాభా, కటిక బీదరికాలతో, భరించలేని బాధలతో జీవించడం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1021**

* * *

**Read other books of Ranganayakamma @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=181**